వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 144 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-




## అమెరిక అధ్యక్షుడిగా ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

న్యూయార్క్,

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని -మిగతా 3 లో



## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం -మిగతా 3 లో



## సైబర్ నేరస్థులతో జాగ్రత్త

- ఆదమరిస్తే ఉన్నదంతా దోచేస్తారు
- సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్ లో శ్రీధర్ బాబు
- సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్న సిపి ఆనంద్

హైదరాబాద్,

టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 హ్యాక్ 2.0ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. -మిగతా 3 లో



## జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

. పోటాపోటీగా బీజేపీ,కాంగ్రెస్ ప్రచారం

రాంచీ,

జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని -మిగతా 3 లో

## ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం



- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కేటీఆర్ ఘాటు హెచ్చరికలు

హైదరాబాద్,

ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన -మిగతా 3లో



## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

న్యూఢిల్లీ,

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను -మిగతా 3 లో



## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

హైదరాబాద్,

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది -మిగతా 3 లో



## ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

వాషింగ్టన్,

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. -మిగతా 3 లో

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం -మిగతా 3లో



ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

## రోడ్ల మరమ్మత్తులో ఇంత నిర్లక్ష్యమా

**-అధికారుల తీరుపై కోమటిరెడ్డి ఆగ్రహం**



**హైదరాబాద్,**
వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యారు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్దం చేయాలని సూచించారు.
ప్యాచ్‌వర్క్‌చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్‌సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## వాట్సాప్‌లో మరో సౌకర్యం

**రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్**




**న్యూఢిలీ**
వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ÷-లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

## కాంగ్రెస్ కీలక నిర్ణయం..


**-హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని విభాగాలు రద్దు**



**హైదరాబాద్**
కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని విభాగాలను రద్దు చేసింది. పీసీసీ చీఫ్‌తోపాటు జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కమిటీలను కూడా రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. హిమాచల్ ప్రదేశ్ పీసీసీ రాష్ట్ర యూనిట్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలతో సహా మొత్తాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆమోదం తెలిపినట్లు అందులో పేర్కొన్నారు. మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ ప్రస్తుతం పీసీసీ అధ్యక్షురాలిగా ఉన్నారు. కాగా, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు నెలకొన్నాయి. పార్టీ నేతల తీరు వల్ల సొంత ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పార్టీని పూర్తిగా పునరుద్ధరించే ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

# అమెరికాతో కలసి పనిచేస్తూనే ఉంటాం

**-ట్రంప్ విజయంపై చైనా స్పందన**
**-పెద్దగా స్పందించని రష్యా**



**న్యూయార్క్,**
అమెరికా అధ్యక్ష ఎన్నికలఫలితాలపై చైనా, రష్యాలు స్పందించాయి. అమెరికా ప్రజల ఎంపికను గౌరవిస్తామని చైనా వెల్లడించింది. అమెరికాతో శాంతియుత సంబంధాలు కొనసాగించడంపై ఆశాభావం వ్యక్తం చేసింది. పరస్పర గౌరవం, సహకార సూత్రాల ఆధారంగా చైనా-అమెరికా సంబంధాలను కొనసాగించే విధానాన్ని కొనసాగిస్తామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. అయితే, డొనాల్డ్ ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే అమెరికా ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ట్రంప్ విజయంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించనప్పటికీ.. క్రెమ్లిన్ అధికారులు వీటిపై స్పందించారు. డొనాల్డ్ ట్రంప్‌నకు పుతిన్ ధన్యవాదాలు తెలపడంపై తమకు సమాచారం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే, అమెరికాను రష్యా విరోధిగా చూస్తుందన్నారు. తమ దేశంపై జరుగుతోన్న యుద్ధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న దేశం గురించి మాట్లాడుతున్నామని అన్నారు. ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు పుతిన్ శుభాకాంక్షలు చెప్పకపోవడం వల్ల సంబంధాలు దెబ్బతింటాయని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రష్యా-అమెరికా సంబంధాలు ఇప్పటికే చరిత్రలోనే అత్యంత క్షీణ దశలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను మార్చడం అమెరికా నూతన నాయకత్వంలోనే ఉందన్నారు. యుద్దాలకు ముగింపు పలుకుతామంటూ ప్రచారంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. ఎన్నికల్లో గెలుపొంది ఓవల్ ఆఫీస్‌లోకి ప్రవేశించిన తర్వాత ఒక్కోసారి ఆ వ్యాఖ్యలు మారే అవకాశం ఉందన్నారు. అమెరికా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి అభివృద్ధి కోసం పని చేయడానికి ఎదురుచూస్తున్నాం. స్వేచ్ఛా విలువలు, ప్రజాస్వామ్యం, సంస్థల రక్షణలో బ్రిటన్- అమెరికా కలిసి ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం అని కీర్ స్టార్మర్ పేరకొన్నారు. ట్రంప్ గత పాలనలో ఉన్న రోజులు మళ్లీ తిరిగి రావాలని కోరుకుంటున్నాం. అప్పటిలా ఫ్రాన్స్- అమెరికా సహకారం కొనసాగాలని ఆశిస్తున్నాం. శాంతి, శ్రేయస్సు కోసం కలిసికట్టు కృషి చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం అని ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు.
ట్రంప్ నాయకత్వంలో మరింత బలమైన అమెరికాను చూడాలనుకుంటున్నాం. అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక మద్దతును ఉక్రెయిన్ కోరుకుంటోందని ఉక్రెయిన్ అధినేత వ్లాదిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌కు అభినందనలు. ప్రపంచంలో అస్థిరత పెరుగుతున్న వేళ.. బలమైన నాయకత్వం ఉన్న అమెరికా సహకారం అవసరం అని నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోటలెన్‌బర్గ్ అన్నారు.

# సర్వేతో ఏ కార్డులూ పోవు

**-ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం**
**-శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం**



**రంగారెడ్డి,**
తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్ననారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోది

# ఢిల్లీలో పరిస్థితి దారుణం

**-రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత**



**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## ఏపీలో బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి



**హైదరాబాద్** : ఏపీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ వైస్-ఛైర్మన్, ఎండీగా ఐఏఎస్ ఆమ్రపాలి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఆమ్రపాలి ఏపీకి వచ్చి రిపోర్ట్ చేశారు. ఆమ్రపాలి తండ్రి వెంకటరెడ్డి ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేశారు. ఆమె విద్యాభ్యాసం విశాఖలో సాగింది. 2010లో ఆమె ఐఏఎస్ కు సెలెక్ట్ అయ్యారు.


## సంపాదకీయం

# గెలుపు కోసం ఉచిత విన్యాసాలు !

ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పనిచేయడం లేదు. కేంద్రంలో పదేళ్లు దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢిల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డీ కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది. కానీ బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళు ్లగా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగా హామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రంమానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీలకన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హా మీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి. అప్పుడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని గుర్తించాలి.

# వివక్షలు లేని వ్యాపార భారతం లక్ష్యం

ఈస్టిండియా కంపెనీ భారత్‌ను అణచివేసింది. తన వ్యాపార శక్తి సామర్థ్యాలతో కాకుండా, భారతీయ సంపద సృష్టికర్తలను తన కుటిల వ్యాపార పద్ధతులతో జీవన్మరణ దుస్థితిలోకి నెట్టివేయడం ద్వారా ఆ కంపెనీ మన దేశంపై పెత్తనం చేసింది. మన మహారాజులు, నవాబులతో భాగస్వామ్యం నెరపి, ముడుపులు, లేదంటే బెదిరింపులతో వారిని వశంచేసుకుని మన మాతృభూమి జీవన చైతన్యాన్ని స్తంభింపజేసింది. సుదూర పరాయి దేశం నుంచి వచ్చిన ఆ కంపెనీ మన సంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలను నియంత్రించిందిబీ పాలనా యంత్రాంగాలపై అజమాయిషీ చేసిందిబీ సమాచార వాహికలను తన ప్రభావ ప్రాబల్యాలలోకి తీసుకున్నది. మనం మన స్వాతంత్ర్యాన్ని మరో దేశానికి కోల్పోలేదు. ఒక గుత్తాధిపత్య వాణిజ్య సంస్థకు చేజార్చుకున్నాము. ఇదొక కఠోర వాస్తవం. ఈ విషాద చరిత్రను మరువ వద్దు, సదా జ్ఞాపకముంచుకోవాలి.మనతో వాణిజ్యానికి వచ్చిన ఈస్టిండియా కంపెనీ మనకు వ్యాపార నిబంధనలను నిర్దేశించింది. పోటీని నిర్మూలించింది. ఎవరు ఎవరికి ఏది అమ్మాలో, అమ్మకూడదో ఆజ్ఞాపించింది. మన సంప్రదాయ వస్త్ర ఉత్పత్తి రంగాన్ని సర్వనాశనం చేసింది. సరుకుల తయారీ వ్యవస్థలను ఆనవాలు లేకుండా చేసింది. వినూత్న ఉత్పత్తులు వేటినైనా ఆ కంపెనీ ప్రవేశపెట్టిందా? విపణి అవకాశాలను విస్తరింపచేసిందా? నాకు తెలియదు. చరిత్ర చెప్పితే కదా. నాకు తెలిసిందల్లా మన దేశంలో అభిని (నల్ల మందు మొక్క) సాగుపై సంపూర్ణ నియంత్రణ సమకూర్చుకుని మరో దేశం (చైనా)లో నల్లమందు వ్యసనపరులకు ఆ సరుకును సరఫరా చేయడంపై ప్రత్యేక, సురక్షిత గుత్త వ్యాపార హక్కులను సాధించుకున్నది. ఆ కంపెనీ మన సిరిసంపదలను దోపిడీ చేసింది. పాలనాధికారాలూ పొంది మన ప్రజలను అధిక పన్నులతో పీడించింది. అయినప్పటికీ బ్రిటన్‌లో ఆదర్శ వాణిజ్య సంస్థ (నవీన పరిభాషలో మోడల్ కార్పొరేట్ సిటిజన్)గా ప్రస్తుతుల నందుకున్నది. ఆ కంపెనీ విదేశీ వాటాదారులు ఆ సంస్థ పేరు ప్రఖ్యాతులకు పొంగిపోయేవారు1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంతో ఈస్టిండియా కంపెనీ ప్రాబల్యం అన్ని విధాల అంతరించింది. దాన్ని మన తీరానికి పంపిన ఆ పరసీమ సామ్రాజ్యవాదులే మన దేశానికి ప్రత్యక్ష పాలకులు అయ్యారు. ఆనాడు ఆ కంపెనీ వ్యాపార, పాలనా కార్యకలాపాలతో నెలకొన్న భీతి ఇప్పుడు మళ్లీ మన దేశ ప్రజలను ఆవహిస్తోంది. ఆ కంపెనీ లక్షణాలను పుణికి పుచ్చుకున్న కొత్త గుత్త వ్యాపారులు మన వ్యాపార, వాణిజ్య రంగాలలో చెలరేగిపోతున్నారు. అపార ధనరాశులను కూడగట్టుకున్నారు. వారి ఆర్థిక అభిజాత్యానికి హద్దులు లేకుండా పోయాయి. కోటానుకోట్ల భారతీయులు కృశించిపోతుండగా ఆ ఆధునిక కుబేరులు ఉజ్వలంగా వెలిగిపోతున్నారు.




మన సంస్థలు, వ్యవస్థలు ఇంకెంత మాత్రం మన ప్రజలకు చెందినవిగా లేవు. వాటి కార్యకలాపాలు మన ప్రజల నిర్ణయాలకు లోబడి జరగడం లేదు. అతి కొద్దిమంది గుత్త వ్యాపారుల ఆదేశాల మేరకు అవి పనిచేస్తున్నాయి. వారి పురోగతే వాటి లక్ష్యమై పోయింది. పర్యవసానంగా లక్షలాది చిన్న పరిశ్రమలు చితికిపోయాయి. మన దేశం ఇప్పుడు యువ భారతీయులకు సరైన ఉపాధి అవకాశాలను కల్పించలేని దుస్థితిలోకి జారిపోయింది. వందే మాతరం. భారత భూమి ఈ గడ్డపై పుట్టిన వారందరికీ మాతృమూర్తి. అయితే ఆమె ప్రసాదించిన అపార సహజ వనరులు అన్నీ ఇప్పుడు గుత్తాధిపత్యంలో ఉన్నాయి. అనేక మంది హక్కులను త్రోసిపుచ్చి ఎంపిక చేసుకున్న అతి కొద్ది మందికి ఆ అనంత సిరులపై స్వామ్యం కల్పించడమేమిటి? భారతమాత పరితాపం చెందుతోంది. దేశ ఆర్థిక రంగంపై గుత్తాధిపత్యం పెంచుకుంటున్న వారి మూలంగా భీతి చెందుతున్న వ్యవస్థాపనాదక్షులు, దేశభక్తి ప్రపూర్ణులు అయిన భారతీయ వ్యాపారులు ఎంతో మంది ఉన్నారని నాకు తెలుసు. మీరూ వారిలో ఒకరుగా ఉన్నారా? ఫోన్‌లో మాట్లాడడానికి సైతం భయపడుతున్నారా? గుత్తాధిపత్యవాదులు రాజ్య వ్యవస్థతో లాలూచీపడి మీ వ్యాపార రంగంలోకి ప్రవేశించి, మీ సొంత సంస్థను స్వాయత్తం చేసుకోవడానికి పూనుకుంటారేమోననే భయం కలుగుతుందా? మీ వ్యాపార సంస్థలను ఆ గుత్తాధిపత్య కంపెనీలకు విక్రయించేలా చేసేందుకు ఐటీ, సీబీఐ, ఈడీ దాడులు జరగవచ్చని ఆందోళన చెందుతున్నారా? వ్యాపార పురోగతికి అవసరమైన పెట్టుబడి సకాలంలో మీకు లభించకుండా చేస్తారేమోనని కలవరపడుతున్నారా? మీ వ్యాపార మనుగడను దెబ్బతీసేందుకు హఠాత్తుగా నియమ నిబంధనలు మార్చివేస్తారేమోనని స్థిమితం కోల్పోతున్నారా? ఇంతకూ ఉత్పత్తుల ఉత్కృష్టతగానీ, వినియోగదారుల బాహుళ్యం కానీ, భావాల వినూత్నత్వంగానీ ఆ బడా గుత్త వ్యాపారుల ప్రధాన యోగ్యత కానే కాదుబీ అది, భారతదేశ పాలనా సంస్థలు, విధాన నిర్ణేతలను తమకు అనుకూలంగా ప్రభావితం చేయగల సామర్థ్యం మాత్రమే. మీ వలే కాకుండా, ఆ బడా గుత్తాధిపత్య కంపెనీలు భారతీయులు ఏ పుస్తకాలు, పత్రికలు చదవాలో, ఎలాంటి సినిమాలు, ఏ టీవీ కార్యక్రమాలు చూడాలో నిర్ణయిస్తున్నాయి. భారతీయులు ఎలా ఆలోచించాలో, ఏ విధంగా మాట్లాడాలో ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడు ఒక వ్యాపారవేత్త విజయం, ఒక వ్యాపార సంస్థ సాఫల్యం లేదా పురోగతిని నిర్ణయిస్తుంది మార్కెట్ శక్తులు కావు, అధికార సంబంధాలు మాత్రమే! వ్యాపార జయాపజయాలను ఇవే నిర్ణయిస్తున్నాయి. మీ హృదయాలలో ఒక భయవిహ్వలత గూడుకట్టుకుని ఉంది. అయితే దానితో పాటు ఆశాభావం కూడా ఉన్నది. ఒక రాజకీయవేత్తగా నా లక్ష్యం, కాదు కర్తవ్యం చారిత్రకంగా అణగారిపోయినవాళ్లు, గొంతుక లేనివాళ్ల పక్షాన నిలబడడమే. సమాజంలో అట్టడుగున ఉన్న చిట్టచివరి బడుగుజీవిని ఉద్ధరించడమే మన ధ్యేయం కావాలన్న గాంధీజీ మాటలే నాకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే నా రాజకీయ కార్యాచరణను సదా ప్రభావితం చేస్తోంది. ఆ ప్రభావమే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, ఆహార హక్కుకు, భూ స్వాధీన బిల్లుకు మద్దతునిచ్చేలా నన్ను పురిగొల్పింది. నియామగిరి ఘర్షణల్లో ఆదివాసీల తరఫున నేను నిలబడ్డాను. మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినప్పుడు వారి పక్షాన నా గొంతు విప్పాను. మణిపూర్ ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి బాధలు చూశాను, వారి వ్యథలు విన్నాను. మీకు ఇదిరాస్తున్న సందర్భంగా గాంధీజీ స్ఫూర్తిదాయకమాటల గాంభీర్యాన్ని, పరమార్థాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయానన్న సత్యాన్ని గ్రహించాను. మన సమాజంలో అనేక సామాజిక శ్రేణులు ఉన్నాయి. మీ వ్యాపార వర్గం వాటిలో ఒకటి. మీరు అనేక ప్రతికూలతల నెదుర్కొంటున్నారు. పీడనలకు గురవుతున్నారు మీకు ఏవైతే నిరాకరించబడ్డాయో అంటే ఒకటి రెండు సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ న్యాయమైన రీతుల్లో పోటీపడే పరిస్థితులు లేకుండా చేశారో అటువంటి పరిస్థితులు, అవకాశాలను కల్పించడమే నా రాజకీయాల లక్ష్యం. ప్రభుత్వం కేవలం ఒకరి ప్రయోజనాలకు మాత్రమే కాపుకాస్తూ మిగతా వారిని ఉపేక్షించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించకూడదు. అవినీతికర రహస్య వ్యాపారపద్ధతులను ప్రోత్సహించకూడదు. ప్రభుత్వ ఏజెన్సీలు అనేవి ఆయుధాలు కాదు. వ్యాపార సంస్థలను బెదిరించడానికి వాటిని దుర్వినియోగం చేయకూడదు.

# బాలిక భారం కాదు-భవితకు ఆధారం

బాల్యం.. ఓ తీపి జ్ఞాపకం. పసితనం కాదది పసిడి వనం' అంటారు ఓ కవి. కానీ ఆ మధుర జ్ఞాపకాలకు చాలా మంది అమ్మాయిలు దూరమ వుతున్నారు. బాలికలకు సరైన వయసు రాకముందే పెండ్లి చేసి తమ భారం దించుకోవాలని కొందరు తల్లిదండ్రులు ఈనాటికీ ఆలోచిస్తున్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) ఇటీవలె విడుదల చేసిన రిపోర్టు ఈ విషయాలను వెల్లడిస్తున్నది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. కానీ అవి యథేచ్ఛగా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ముక్కుపచ్చలారని వయసులోనే కుటుంబ భారం అమ్మాయిల భుజాలపై పడుతోంది. కొందరైతే అదనపుకట్నం దాహానికి బలైపోతున్నారు. దేశ వ్యాప్తంగా ఏటా పదిహేను లక్షల మందికి బాల్య వివాహాలు జరుగుతున్నాయని కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీని కారణంగా వారంతా చదువుకు దూరమవుతున్నారని, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడంతో పేదరికం నుంచి బయటకు రాలేకపోతున్నారని ఆవేదన చెందుతోంది. ఒకపక్క బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాలికల సంరక్షణే తమ ధ్యేయం అన్నట్టు ఉపన్యాసాల్లో తెగ ఊదరగొడు తున్నారు. మరో పక్క ప్రతి ఏటా బాల్య వివాహాల సంఖ్య పెరిగిపోతోంది. ఇదేనా మోడీగారు పదే పదే వల్లెవేస్తున్న 'బేటీ బచావో-బేటీ పడావో'నినాద ఫలితం. ఇక ఎన్‌సీపీసీఆర్ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 23 వరకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి బాల్యవివాహాల నిరోధక చట్టంలోని నిబంధనల ప్రకారం వివరాలు సేకరించింది. వాటిని క్రోడీకరించి ఇటీవలె తన నివేదికను ప్రపంచం ముందు పెట్టింది. సామాజిక



దురాచారం, అవిద్య, ఆడపిల్లలపై వివక్ష, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు, బాల్య వివాహాల వల్ల సంభవించే నష్టాలు, సమస్యలపై, చట్టంపై అవగాహన లేకపోవడం బాల్య వివాహాలకు ముఖ్య కారణంగా చెప్పుకోవచ్చు. బాల్య వివాహాలతో అమ్మాయిల చదువులు మధ్యలోనే అటకెక్కు తున్నాయి. ఇంటి పనికే పరిమితమై ఆర్థిక స్వాతంత్ర్యానికి దూర మయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది వారి వ్యక్తిగత వృద్ధికే కాక దేశ ఆర్థిక వృద్ధికి సైతం ఆటం కం కలిగిస్తుందనేది ఎవ్వరూ కాదలేని సత్యం.

ఇలా చదువుకోవల్సిన వయసులో కుటుంబ భారాన్ని మోయాల్సిన దుస్థితిలోకి అమ్మాయిలు నెట్టివేయబడుతున్నారు. అంతేకాక వారిపై గృహహింస, వేధింపులు కూడా పెరిగిపో తున్నాయి. ఆరోగ్యం, సంరక్షణ సైతం వీరికి ఉండటం లేదు. రక్తహీనతతో బాధపడు తున్నారు. చిన్నతనంలోనే గర్భం ధరించి నెలలు నిండని శిశువులకు జన్మనిస్తున్నారు. ఇది తల్లీ, పిల్లల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. ప్రస్తుతం 15-19 ఏండ్లలోపు బాలికల్లో పదహారు శాతం మందికి అప్పటికే వివాహాలైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముప్పు పరిధిలో ఉన్న చిన్నారులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, జ్హార?ండ్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ఇక తెలంగాణ విషయానికి వస్తే 9,202 మంది చిన్నారులు ప్రమాదంలో ఉన్నట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆరు లక్షల పాఠశాలల నుంచి తీసుకున్న గణాంకాల ప్రకారం సుమారు పదకొండు లక్షల మంది బాలికలు తీవ్ర ప్రమాదంలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విధంగా బాల్యవివాహాలు పెద్ద ఎత్తున జరుగుతున్నా, ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వెలుగులోకి రాకపోవడం శోచనీయం. 2022లో దేశవ్యాప్తంగా సుమారు వెయ్యి కేసులు నమోదైతే అందులో తెలంగాణ నుంచి యాభై ఐదు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్ని పరిశీలించగా నెల రోజులపాటు ముందస్తు సమాచారం లేకుండా వేల మంది బాలికలు పాఠశాలకు రావడం లేదని వెల్లడైంది. మరో 6,551 మంది తరగతులకు సక్రమంగా హాజరుకావడం లేదని పేర్కొంది.

ఈ లెక్కలన్నీ పరిశీలిస్తే దేశంలో బాల్య వివాహల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో స్పష్టంగా అర్థమవుతోంది. ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కషాయదళం మహిళలను, ఆడ పిల్లలను ఇంటికే పరిమితం చేసే విధానాలను పక్కా ప్రణాళికతో రూపొందిస్తోంది. మనువాదం, సనాతన ధర్మాలను ముందుకు తెచ్చి మహిళల పరిస్థితి మరింత దిగజారేలా చేస్తోంది.

# విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

**-ఎస్సీ బాలుర హాస్టల్ సమస్యలపై సిపిఎం జిల్లా నాయకుల డిమాండ్**



**బల్మూరు నవంబర్ 6 ప్రజా స్వేచ్ఛ**

బల్మూరు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్‌లో బాత్రూమ్ తలుపులు లేకపోవడం, తగినంత పరిశుభ్రత లేకపోవడంతోపాటు నీటి సరఫరా సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "విద్యార్థులకు కావాల్సిన దుప్పట్లు ఇంకా అందలేదు, ఫిల్టర్ నీటి సదుపాయం లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇంకా, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాలేదు, ఇది విద్యార్థులకు ఇబ్బందిని కలిగిస్తోంది," అని ఆయన పేర్కొన్నారు. జిల్లా అధికారులను ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని దేశనాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు గోపాల్, నాగరాజు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణులు అంతా ఒకే కులం

**-ప్రభుత్వం నిర్వహించే బీసీ కుల గణనలో తప్పులను సవరించాలి**
**- స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు గోపీనాథ్**




**వనపర్తి నవంబర్ 6 ప్రజా స్వేచ్ఛ**

విశ్వబ్రాహ్మణులంతా ఒకే కులం అని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణ ఫారం లో ఉన్న తప్పులను సవరించాలని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ అన్నారు. విశ్వబ్రాహ్మణులు లేదా విశ్వకర్మ అని పిలువబడే కులములో వృత్తులు పలు రకాలుగా ఉన్నప్పటికి కులమంతా ఒకటే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ కుల గణన లో సీరియల్ నెంబర్ 75 నుంచి 79 వరకు ఉన్నటువంటి క్రమ సంఖ్యలలో కమ్మరము,వడ్రంగము, కంచరి,శిల్పి, మరియు స్వర్ణ శిల్పులు వేరువేరు కులాలుగా చూపించడము తప్పని,వీరి క్రమసంఖ్య అందరికీ కలిపి ఒకటే చూయించి వారు చేసే వృత్తులను గుర్తిస్తే మంచిదని, విశ్వబ్రాహ్మణులు విడదీసి వృత్తులను కులాలుగా చూయించడము ఏమాత్రం సరైన విధానం కాదని ఇలాంటి చర్యల వలన భవిష్యత్ తరాల్లో మా కమ్యూనిటీకి సమస్యలు వస్తాయని ఆయన అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే.. 10 ప్రధాన అంశాలు..!!

**ప్రజా స్వేచ్ఛ**

ఈ సర్వేలో భాగంగా.. సమగ్ర వివరాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్వేకు సంబంధించి మొత్తం 56 ప్రశ్నలు తయారుచేశారు. ప్రతీ కుటుంబం నుంచి ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. అయితే.. అసలు ఈ సర్వేలో ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు.. సర్వే ఎలా చేస్తారు.. దీని ఉద్దేశం ఏంటీ.. ఓసారి చూద్దాం.




1.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీసుకున్న అప్పులపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్ల కాలంలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి తీసుకున్నారు అనే ప్రశ్నలు అడగనున్నారు. వీటికి వివరంగా సమాధానం చెప్పాలి. బ్యాంకులు, ఎస్‌హెచ్‌జీ నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను చెప్పాలని ప్రభుత్వం కోరింది.

2.గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారా? ఆ పథకాల ఏంటి? వీటి వివరాలు కూడా సేకరిస్తారు. కచ్చితమైన సమాచారం సర్వే చేసే వారికి ఇవ్వాలి.

3.కుటుంబ సభ్యులందరి ఆస్తుల వివరాలకు సంబంధించి కూడా ప్రశ్నలు ఉన్నాయి. ద్విచక్రవాహనం, కారు, వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల వివరాలు చెప్పాల్సి ఉంటుంది.

4.ఇంటికి సంబంధించిన ప్రశ్నలు కూడా అడుగుతారు. ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. భూమికి సంబంధించి.. ఎంత భూమి, ఎన్ని ఎకరాలు, అది పట్టా భూమా? ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ ల్యాండా, పట్టాలేని అటవీ భూమా.. ఈ వివరాలు స్పష్టంగా చెప్పాలి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

5.ఈ సమగ్ర కుటుంబ సర్వేలో యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేసుకుంటారు. దీంతోపాటు కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే పని, ఉద్యోగ వివరాలను సేకరిస్తారు.

6.తెలంగాణలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

7.ఈ సర్వే ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవకాశాలు మెరుగుపరిచేందుకు, అన్నివర్గాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సర్వేకు ప్రణాళి కశాఖ నోడల్ విభాగంగా వ్యవహరించనుంది.

8.తెలంగాణ వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఈ సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48,229 మంది ఉన్నారు. టీచర్లే కాకుండా ఇతర కేటగిరీల ఉద్యోగులను కూడా సర్వేకు వినియోగించే అవకాశం ఉంది.

9.జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు, సర్వే చేసేవారి నియామకం, ఇళ్ల జాబితా, డేటా ఎంట్రీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తారు.

10.ఈ సర్వే చేయడానికి గ్రామాల్లోని ఇళ్లను ఈబీలుగా విభజిస్తారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే మొత్తంగా దాన్ని ఒకే ఈబీగా నిర్ణయించి ఒక సర్వే అధికారికి అప్పగిస్తారు. అంతకన్నా ఎక్కువ ఉంటే.. వాటిని చిన్న యూనిట్లుగా.. అప్పగిస్తారు. నవంబర్ నెల ఎండింగ్ వరకు సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ రాజీలేని పోరాటం





**-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్**
**-ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలు**

**ప్రజా స్వేచ్ఛ చేర్యాల**

కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఏఐటీయూసీ కి మాత్రమే దక్కిందని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ అన్నారు. కార్మిక సంఘం 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కార్మిక సంఘం జెండాను అశోక్ ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ భారతదేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఉద్భవించిందన్నారు. కార్మిక సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించి పెట్టిన ఘనత తమ సంఘానికే దక్కిందన్నారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులను సంఘటితం చేస్తూ, కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్, వివిధ రంగాలలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికుల పక్షాన వారి హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేసి అనేక హక్కులను సాధించిన చరిత్ర ఏఐటీయూసీదే అని అన్నారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి బడా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కర్రె ఆంజనేయులు, గూడెపు సుదర్శన్, బూరుగు సత్తయ్య గౌడ్, దండెబోయిన వెంకటేష్, మనేపల్లి కిష్టయ్య, మల్లిగారి నర్సింహులు, కలియాడపు నర్సయ్య, సురేందర్, ప్రభాకర్, కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదెకరాలకే రైతు భరోసా...!!

**- మార్గదర్శకాలు సిద్ధం- అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్**
**- నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ**

**ప్రజా స్వేచ్ఛ**




హైదరాబాద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ. 20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది. వానాకాలం నుంచా? యాసంగి నుంచా? రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం. ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ. 18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ. 1,500 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ. 7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో రైతు భరోసాలో దుబారాను కట్టడి చేసినా పెట్టుబడి సాయం కోసం దాదాపు రూ. 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. విస్తృత అభిప్రాయ సేకరణ పూర్తి ఇప్పుడున్న లెక్కల ప్రకారం ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే కటాఫ్ ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసినట్టు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున, అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే ఆ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. మొత్తానికి వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్టు వినికిడి. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా జాబితా నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**-ఇంచార్జ్ కమిషనర్ ఆర్వీ కర్ణన్.**



జగిత్యాల ప్రతినిధి(కొడిమ్యాల ), పజా స్వేచ్ఛ
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా సేకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటి గోడకు స్టిక్కర్ తప్పనిసరిగా అంటించాలని, సర్వేలో అలసత్వం వహించరాదని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం రామన్నపేట గ్రామంలో పల్లె దవాఖానను పరిశీలించారు. గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిని చెక్ చేసి మందుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధుసుధన్, రఘు వరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం నగర్ కాలనీ లో జరిగిన కులగణన సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



పజా స్వేచ్ఛ ఎల్ బి నగర్, నవంబర్ 6:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే(కులగణన)నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బుధ వారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కాలనీ సీసాలబస్తి లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉప కమిషనర్ సుజాత,కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్,యాదాశంకర్,బైర శంకర్,విజయలక్ష్మి, వాణి,రాము, వీక్కీకిరణ్ మరియు పలువురు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమాని ఆర్థిక సహాయం



చౌటుప్పల్ నవంబర్ 6: పజా స్వేచ్ఛ
లింగోజి గూడెం (2వార్డ్)కి చెందిన పోలేపల్లి బాలమణి గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది ఆ కుటుంబ పరిస్థితిని అలోచించి (కొడుకు రాంప్రసాద్)కి 10,000 ఆర్థిక సహాయం అందించిన సుంకరమోని శ్యామ్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామి, మారుపాక సత్తయ్య, పెద్దగోని జంగయ్య, బాతరాజు దశరథ, మట్టపల్లి యాదగిరి, శ్రీమన్నారాయణ, నల్ల చంద్రశేఖర్, రమేష్, నరేష్,శ్రీను, లింగస్వామి, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-పోమల్ పల్లి గ్రామంలో కుల గణన సర్వేలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 06
పజా స్వేచ్ఛ
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని.. తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకే సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారత్నం, ఎంపీడీవో రవిచంద్ర కుమార్, తహసిల్దార్ అజం అలి, వ్యవసాధికారి శిరీష, ఎంఈఓ చంద్రశేఖర్, ఎంపివో కిష్టప్ప, మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య ఉప సర్పంచ్ రమేశ్, నాయకులు పల్లె ఆనంద్ కుమార్, సురేష్ రెడ్డి, అంజయ్య, రామ్ రెడ్డి, రాజశేఖర్, భాస్కర్ గౌడ్, ఇబ్రహీం, అమేర్, అంజయ్య, పెంటయ్య, రాములు, సురేష్, లింగం, జంగయ్య, అఖిల్, మనోహర్, అజహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం...

- కులగన్న చేస్తామని గతంలో మాటిచ్చాం
- ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం
- కుల గణనకు ప్రజలు సహకరించాలి

**-టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్**



మేడిపల్లి, పజా స్వేచ్ఛ నవంబర్ 06:
కుల గణన ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాలల సామాజిక అసమానతలు లేకుండా చేసే అవకాశం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఘట్ కేసర్ మున్సిపల్ లో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ... కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు... ఇచ్చిన మాటనువు నిలబెట్టుకునేందుకు నేడు ఆ హామీని సర్కారు నెరవేరుస్తుందని కొనియాడారు.. కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి (ధర్మపురి ),
పజా స్వేచ్ఛ
సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలను కోరారు. బుధవారం ధర్మపురి మున్సిపల్ కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారు ఎంత మంది ఉన్నారు,ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి,ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది అన్న తదితర విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించడం జరుగుతుందని,అట్టి సర్వే ఈ రోజు నుండి ప్రారంభం అవ్వడం జరుగుతుందని,ఇట్టి సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించడం జరుగుతుందనీ,దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందన్నారు.అధికారులు కూడా ప్రజలనుండి ఖచ్చితమైన వివరాలను సేకరించాలని,ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు వారికి ఇవ్వాల్సి ఉంటుందనీ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి రూ.కోటి అందజేత



తుర్కయంజాల్,
పజా స్వేచ్ఛ వంబర్ 06:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటిలు సీఎం రేవంత్ రెడ్డి చేతులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ లు, వైస్ ఛైర్మన్ లు అన్ని జిల్లా డీసీసీబీ ఛైర్మన్ లు,పాక్స్ లు, ఉద్యోగులు సీఎం నివాసంలో కలసి, సీఎం రిలీఫ్ ఫండ్ కు సహాయానిది గా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మణితివర్యులు,సీఎం సహాయ మంత్రి వేం.నరేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఛైర్మన్ రవీందర్, డీసీసీబీ ఛైర్మన్ లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ లో ఘనంగా ప్రారంభమైన కుల గణన కార్యక్రమం





పజా స్వేచ్ఛ హిమాయత్ నగర్, నవంబర్ 6:
హిమాయత్ నగర్ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన బీసీ ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ యొక్క కుల గణన సర్వే కార్యక్రమం హిమాయత్ నగర్ డివిజన్లో విట్టల్ వాడి బస్తీలో మున్సిపల్ డీఎంసీ మారుతి దివాకర్ .హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటి మూడు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి ఒక స్టిక్కరింగ్ పెట్టి ఆ ఇంటి వారి యొక్క ముఖ్య ఆధారాలను ఇంటివారికి సంబంధించిన వివరాలను సిద్ధంగా పెట్టుకుని అధికారులు వచ్చినప్పుడు వివరాలను వారికి చూపించి వారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 56 ప్రశ్నలకు సమాధానాలు ఇంటి యజమాని వద్ద నుండి తెలుసుకొని వారి కులము ఆర్థిక స్థితి వారి ఇంట్లో ఉండి చదువుకునే వారు మరియు విదేశాలకు వెళ్లి చదువుకునే వారి వివరాలను తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు వారి యొక్క అవసరాలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగపడుతుంది నీకు ప్రజలందరూ కూడా సహకారం అందించాలని కోరడమైనది, ఈ యొక్క కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ వనజ ,ప్రాపర్టీ టాక్స్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ ,ఎం సి రవీందర్ గౌడ్, బిల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము,, సరస్వతి, సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి రామన్ గౌడ్ స్థానికులు ప్రియరాజస్వాల్, ప్రదీప్ రెడ్డి, సంజీవరెడ్డి, రమేష్, డేవిడ్, మహేష్, అనీష్, మన్సూర్, భాష, సందీప్, శేఖర్, శివకుమార్, అభిషేక్, హితేష్, శివ యాదవ్, సుజాత, అనుష, జగదీష్, ఆదర్శ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజినెస్


# ఈవీ రంగంలోకి రాయల్ ఎన్‌ఫీల్డ్..
# ఏడాదిలో ఈవీ బైక్ ఫ్లయింగ్ ఫ్లీ సీ6..?!



ఆకాశాన్నంటే రీతిలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయాయి.. మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం పెట్రోల్ - డీజిల్ లకు ప్రత్యామ్నాయ ఇంధనంతో ప్రత్యేకించి ఎలక్ట్రిక్ తో నడిచే వాహనాలకు గిరాకీ పెరుగుతోంది. కార్లు, ఆటోలు, స్కూటర్లలో ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చేస్తున్నాయి. ఆ బాటలో ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ చేరింది. తాజాగా భారత్ మార్కెట్లో తొలి ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ ప్రదర్శించింది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 అనే బ్రాండ్ తో తీసుకొచ్చింది. 1940వ దశకంలోని రాయల్ ఎన్ ఫీల్డ్ ఫ్లయింగ్ ఫ్లీ మోటారు సైకిల్ స్ఫూర్తితో ఫ్లయింగ్ ఫ్లీ సీ6 ( ఎలక్ట్రిక్ బైక్ ప్రదర్శించింది. ఈ బైక్‌కు రౌండ్ ఎల్ఈడీ హెడ్ లైట్, ఫ్రంట్‌లో రిర్డర్ ఫోర్క్ ఉంటాయి. ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్ తో వస్తున్న ఈ విద్యుత్ బైక్‌లో రెండు సీట్ల వర్షన్లు వస్తాయని సమాచారం. ఇక టీఎఫ్టీ డిస్ ప్లే ఉంటది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 100-150 కిమీ దూరం ప్రయాణించొచ్చు. తాము మార్కెట్లో ఆవిష్కరించే విద్యుత్ మోటారు సైకిళ్లన్నీ 'ఫ్లయింగ్ ఫ్లీ' బ్రాండ్ కింద తీసుకొస్తున్నట్లు రాయల్ ఎన్ ఫీల్డ్ వెల్లడించింది. అయితే ఈ మోటారు సైకిల్‌లో వాడే ఫీచర్లు, ధర తదితర వివరాలు వెల్లడించలేదు. 2026లో రాయల్ ఎన్ ఫీల్డ్ ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ ఫ్లీ సీ6 మోటారు సైకిల్ మార్కెట్లోకి తేవడానికి చర్యలు ప్రారంభించింది.

## 25 వేల కోట్ల జీఎస్టీ ఎగవేతలు

### 18 వేల బోగస్ సంస్థల గుర్తింపు




జీఎస్టీ ఎగవేతలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎగవేతలు మాత్రం ఆగడం లేదు. జీఎస్టీ కింద 18 వేల బోగస్ సంస్థలను గుర్తించినట్లు, వీటిద్వారా రూ.25 వేల కోట్ల పన్ను ఎగవేతలు జరిగాయని జీఎస్టీ ఉన్నతాధికారులు తెలిపారు. మోస పూరిత కంపెనీలకు వ్యతిరేకంగా జీఎస్టీ అధికారులు చేపట్టిన దాడుల్లో 73 వేల కంపెనీలు వివరాలు సేకరించారని, వీటిలో 18 వేల సంస్థలు బోగస్‌వని గుర్తించినట్లు, ఈ సంస్థలు ఎలాంటి వస్తువులకు సంబంధించి ఇన్వాయిస్ లేకుండా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఎగ్గొట్టినట్లు గుర్తించినట్లు చెప్పారు. వీటి విలువ రూ.24,500 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు. అలాగే ఈ ప్రత్యేక కార్యక్రమంలో పలు సంస్థలు స్వచ్ఛందంగా రూ.70 కోట్ల మేర జీఎస్టీ చెల్లింపులు జరిపినట్లు ఆయన చెప్పారు. మోసపూరిత జీఎస్టీ రిజిస్ట్రేషన్లకు వ్యతిరేకంగా కేంద్ర సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఆగస్టు 16 నుంచి అక్టోబర్ చివరి నాటికి దేశవ్యాప్తంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. తొలి విడుత నిర్వహించిన డ్రైవ్‌లో 21,791 సంస్థలు మోసపూరితవిగా గుర్తించారు

# ట్రంప్ గెలుపుతో పసిడి పరుగు..
# మూడు రోజుల తగ్గాక రూ.1100 పెరిగిన గోల్డ్..!







అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది. ఈక్విటీ మార్కెట్ల నుంచి గోల్డ్, బాండ్స్, క్రిప్టో కరెన్సీల వరకు ఉంది. ప్రస్తుతం హెూరాహెూరీగా సాగుతున్న ఎన్నికల సమరంలో ట్రంప్ విజయానికి వేళ పసిడి ధరలు సైతం స్వల్ప పెరుగుదలను చూశాయి. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లు సైతం లాభాలతో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖలో గ్రాము ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి రూ.1,05,000 వద్ద విక్రయాలు జరిగినాయి

# యశస్వీ, పంత్ ముందుకు.. 8 స్థానాలు కోల్పోయిన కోహ్లీ





- స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో వైఫల్యానికి భారత స్టార్ ఆటగాళ్లు మూల్యం చెల్లించుకున్నారు. మూడు టెస్టుల సిరీస్‌లో ఒకే ఒక అర్ధ శతకంతో నిరాశపరిచిన కెప్టెన్ రోహిత్ శర్మ , మాజీ సారథి విరాట్ కోహ్లీ లు ర్యాంకింగ్స్ వెనకబడ్డారు. ఐసీసీ బుధవారం ప్రకటించిన పురుషుల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్ ఏకంగా 8 స్థానాలు కోల్పోయాడు. ఒకప్పుడు నంబర్ 1 ర్యాంకలో నిలిచిన రన్ మెషిన్ ఇప్పుడు 22వ ర్యాంకులో ఉన్నాడు. ఇక హిట్‌మ్యాన్ సైతం పలు స్థానాలు దిగజారి 26వ స్థానంలో నిలిచాడు. సొంతగడ్డపై ముగిసిన టెస్టు సిరీస్‌లో కివీస్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ యశస్వీ జైస్వాల్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ మాత్రం తన ర్యాంకు మెరుగుపరుచుకున్నారు. విధ్వంసక ఆటగాడైన యశస్వీ 804 పాయింట్లతో 4వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. వాంఖడేలో న్యూజిలాండ్ బౌలర్లను ఎదిరిస్తూ సూపర్ ఫిఫ్టీ బాదిన పంత్ 750 పాయింట్లతో ఆరో ర్యాంక్ సాధించాడు. టీమిండియా నుంచి యశస్వీ, పంత్ ఇద్దరే టాప్ -10లో చోటు దక్కించుకున్నారు.

**ట్రిపుల్ సెంచరీతో మూడుకు**

ఐసీసీ ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్ 903 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ 804 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. పాకిస్థాన్‌పై ట్రిపుల్ సెంచరీతో రికార్డులు బద్దలుకొట్టిన ఇంగ్లీష్ జట్టు చిచ్చరపిడుగు హ్యారీ బ్రూక్ 3వ ర్యాంక్ కొల్లగొట్టాడు. భారత పర్యటనలో విశేషంగా రాణించిన న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ 7 స్థానం సాధించగా.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో శతకాలతో చెలరేగిన పాకిస్థాన్ స్టార్ సాద్ షకీల్ 9వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 8 వ ర్యాంక్, మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ 10వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు.

## స్పోర్ట్స్


# వన్డే కెప్టెన్‌గా వైదొలిగిన కమిన్స్..
# కొత్త నాయకుడు ఎవరంటే..?





ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టును వీడాడు. ప్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడో వన్డేకు కమిన్స్ అందుబాటులో ఉండడం లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సన్నద్ధతపై అతడు దృష్టి పెట్టనున్నాడు. దాంతో, పాక్‌తో జరగాల్సిన ఆఖరి వన్డేకు వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ ను కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. టీ20 సిరీస్‌కు కూడా ఇంగ్లిస్ సారథిగా ఎంపికయ్యాడని బుధవారం ఆసీస్ బోర్డు వెల్లడించింది. కెప్టెన్ లేకుండానే టీ20 స్క్వాడ్‌ను ప్రకటించిన ఆస్ట్రేలియా బోర్డు ఇంగ్లిస్‌కే పగ్గాలు అప్పగించింది. రెగ్యులర్ సారథి మిచెల్ మార్ష్, ఓపెనర్ ట్రావిస్ హెడ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఆసీస్ సెలెక్టర్లు టీ20 స్పెషలిస్ట్ అయిన ఇంగ్లిస్‌ను నాయకుడిగా ఎంపిక చేశారు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 స్క్వాడ్‌లో ఇంగ్లిస్ అంతర్భాగం. మైదానం లోపలా, బయటా అతడికి మంచి మర్యాద ఉంది. గతంలో ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఇంగ్లిస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతడు జట్టులో సానుకూల వాతావరణం తేగలడు. అంతేకాదు సీనియర్లు మాట్ షార్ట్, ఆడం జంపా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్‌ల నుంచి అతడికి పూర్తి సహకారం లభిస్తోంది' అని చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ ఓ ప్రకటనలో తెలిపాడు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 స్క్వాడ్‌లో ఇంగ్లిస్ అంతర్భాగం. మైదానం లోపలా, బయటా అతడికి మంచి మర్యాద ఉంది. గతంలో ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఇంగ్లిస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతడు జట్టులో సానుకూల వాతావరణం తేగలడు. అంతేకాదు సీనియర్లు మాట్ షార్ట్, ఆడం జంపా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్‌ల నుంచి అతడికి పూర్తి సహకారం లభిస్తోంది' అని చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ ఓ ప్రకటనలో తెలిపాడు.

# 'స్పెయిల్ బుల్' వీడ్కోలు మ్యాచ్..
## తరలిరానున్న టెన్నిస్ దిగ్గజాలు




టెన్నిస్ లెజెండ్, మాజీ వరల్డ్ నంబర్ 1 రఫెల్ నాదల్ వీడ్కోలు మ్యాచ్‌కు వేళైంది. డేవిస్ కప్ ఫైనల్స్‌తో స్పెయిన్ బుల్ తన సుదీర్ఘ కెరీర్ ముగించనున్నాడు. దిగ్గజమైన అతడి ఆఖరి పోరును చూసేందుకు టెన్నిస్ స్టార్లు తరలి రానున్నారు. ఒకప్పుడు నాదల్ ప్రత్యర్థులైన రోజర్ ఫెదరర్‌తో పాటు నొవాక్ జకోవిచ్, బ్రిటన్ మాజీ ఆటగాడు ఆండీ ముర్రేలు హాజరు కానున్నారు. ఈ విషయాన్ని టోర్నమెంట్ డైరెక్టర్ ఫెలిసియానో లోపెజ్ వెల్లడించాడు. టెన్నిస్ యోధుడైన నాదల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి అతడికి ఘన వీడ్కోలు పలకాలని ఫెదరర్, జకోవిచ్, ముర్రేలతో పాటు పలువురు టెన్నిస్ స్టార్లు భావిస్తున్నారు. దాంతో, ఇప్పుడు అందరి కళ్లన్నీ డేవిస్ కప్ ఫైనల్స్ మీదు ఉన్నాయి. అక్టోబర్‌లోనే వీడ్కోలు ప్రకటన చేసిన నాదల్ చివరి టోర్నీగా డేవిస్ కప్ ఫైనల్స్ ఆడుతానని చెప్పిన విషయం తెలిసిందే. స్వదేశంలో జరుగబోయే డేవిస్ కప్ ఫైనల్స్ 8వ సీజన్ నాదల్‌కు ప్రొఫెషనల్ ప్లేయర్‌గా ఆఖరి మ్యాచ్. అక్కడి మలగాలో నవంబర్ 19వ తేదీన ఈ టోర్నీ మొదలు కానుంది. ఆరు రోజుల పాటు సాగే డేవిస్ కప్ ఫైనల్స్‌లో రఫా చివరిసారిగా దేశం తరఫున బరిలోకి దిగుతున్నాడు. దాంతో, అతడి విజయం సాధించాలని అభిమానులంతా కోరుకుంటున్నారు.



# గాయం ఇబ్బంది పెడుతోంది

టాలీవుడ్ హీరోయిన్ చాందిని చౌదరి కొన్ని రోజులుగా గాయంతో బాధపడుతున్నారు. దాంతో కొన్నాళ్లు షూటింగులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని చాందిని స్వయంగా తన ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్ట్ చేశారు. 'కొన్నాళ్ల కిత్రం నాకు ఓ గాయమైంది. దాన్ని పెద్దగా పట్టించుకోకుండా షూటింగ్స్‌లో పాల్గొన్నాను. ఇప్పుడు ఆ గాయం తిరగబెట్టింది. షూట్ కోసం వెళుంటే మరింత నొప్పిగా అనిపిస్తోంది. దీంతో అన్నింటికీ కొన్నాళ్లు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను' అని ఆ పోస్టులో చాందిని పేర్కొన్నారు. 'కలర్ ఫొటో' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న చాందిని... గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్ చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం బాలకృష్ణ కొత్త సినిమాలో నటిస్తున్నారు.





# రివాల్వర్‌తో రెడీ

నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తి సురేశ్ వరుస సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఈ భామ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రివాల్వర్ రీటా . చంద్రు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రివాల్వర్ రీటా పంపిణీ హక్కులకు సంబంధించిన వార్త నెట్టింట వైరల్ అవుతోంది ఈ సినిమా తెలుగు పంపిణీ హక్కులను హాస్య మూవీస్ నిర్మాత రాజేశ్ దండా దక్కించుకోగా.. కర్ణాటక హక్కులను బెంగళూరు కుమార్ ఫిలిమ్స్ దక్కించుకుంది. కీర్తిసురేశ్ సినిమాకు క్రేజీ ఎలా ఉందో తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీలో రాధికాశరత్ కుమార్, అజయ్ ఘోష్, సునీల్, జాన్ విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల లాంఛ్ చేసిన విడుదల చేసిన రివాల్వర్ రీటా టీజర్ కీర్తి సురేశ్ మార్క్ హ్యూమర్ టచ్‌తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్‌గా సాగుతోంది. కీర్తి సురేశ్ మార్కెట్‌లో కూరగాయలు కొంటుండగా.. పాత అంబాసిడర్ కారులో ఉన్న దొంగలునుంచి ఆమెను చూస్తారు. కారులో కీర్తిసురేశ్ దగ్గరకు వచ్చి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్తారు. ఆ తర్వాత వారిని వెంబడించిన కీర్తిసురేశ్ రివాల్వర్ రీటాగా మారుతుంది. ఇంతకీ రివాల్వర్ రీటా ఏదైనా మిషన్‌లో పాల్గొంటుందా.. ? అనేది సస్పెన్స్ లో పెడుతూ సాగే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి



రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.




# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు

ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వహాకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# నువ్వు నా హృదయాన్ని టచ్ చేశావ్..

రీసెంట్ డేస్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ముఖ్యంగా ఈ దీపావళికి ప్రధానంగా మూడు సినిమాలు విడుదలయ్యాయి. అమరన్, క, లక్కీ భాస్కర్ సినిమాలు దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఈ మూడు సినిమాలు మంచి విజయుగాన్ని అందుకున్నాయి. ఇక అమరన్ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందిమేజర్ ముకుంద్ వరదరాజన్ పోరాట కథ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టింది. శివకార్తికేయన్-సాయి పల్లవి జంట నటించిన ఈ సినిమా థియేటర్లను దద్దరిల్లేలా చేస్తోంది. అమరన్ విడుదలైన రోజు నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించిన అమరన్‌ను ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు కూడా చాలా మంది అభినందిస్తున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ జ్యోతిక సినిమాని, నటి సాయి పల్లవిని మెచ్చుకున్నారు.దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అద్భుతంగా రూపొందించారని, జై భీమ్ తర్వాత తాను చూసిన మరో తమిళ క్లాసిక్ అమరన్ అని జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. నటుడు శివకార్తికేయన్ నటనను కూడా ప్రశంసించారు జ్యోతిక. అలాగే సాయి పల్లవిని కొనియాడుతూ, చివరి పది నిమిషాల్లో నువ్వు అద్భుతంగా నటించావు. నిన్ను చూసి గర్వపడుతున్నాను అని రాసుకొచ్చారు జ్యోతిక. ఇదిలా ఉంటే, మేజర్ ముకుంద్ భార్య ఇందు రెబెక్కా త్యాగాన్ని కూడా జ్యోతిక ప్రస్తావించారు." 'అమరన్ బృందానికి సెల్యూట్. దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి మీరు సృష్టించిన అద్భుతం ఇది. జైభీమ్ తర్వాత తమిళంలో మరో క్లాసిక్. శివకార్తికేయన్‌కు అభినందనలు. ఈ పాత్రను చేయడానికి మీరు చేసిన కృషి, శ్రమను నేను ఉహించగలను. సాయి పల్లవి ఎంతటి గొప్ప నటి. మీరు చివరి 10 నిమిషాల్లో నా హృదయాన్ని, శ్వాసను ఆపేశారు. నిన్ను చూసి గర్విస్తున్నాను. శ్రీమతి ఇందు రెబెక్కా వర్గీస్ మీ త్యాగం, సానుకూలత మా హృదయాలను తాకాయి అలాగే మా ఆత్మలను వెలిగించాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్ -ప్రతి పౌరుడు మీ పరాక్రమాన్ని జరుపుకుంటారు. మేము మా పిల్లలను మీలాగే పెంచాలనుకుంటున్నాము. భారత సైన్యానికి ఇది సముచితమైన నివాళి. జై హింద్, దయచేసి ఈ డైమండ్ ప్రేక్షకులను మిస్ అవ్వకండి అని జ్యోతిక రాసుకొచ్చారు..

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492